ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం 11 సెప్టెంబర్ 2026

# పనీర్‌కు సర్కార్ షాక్..

## ఏడాది పాటు తయారీ, అమ్మకాలపై బ్యాన్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11:** ప్రజల ఆరోగ్యం మీద సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. పాలతో సంబంధం లేకుండా కెమికల్స్, ఇతర పదార్థాలతో తయారు చేసే నాన్-డెయిరీ..కృత్రిమ పనీర్‌పై ఏడాది పాటు నిషేధం విధించింది. టీజీ సేఫ్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన్రు. ఇప్పటి నుంచి ఏడాది పాటు ఈ బ్యాన్ అమల్లో ఉంటుంది.రాష్ట్రంలో కృత్రిమ పనీర్ తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, స్టోరేజ్, డిస్ట్రిబ్యూషన్, విక్రయాలపై పూర్తిగా నిషేధం విధించిన్రు. అసలైన పనీర్ పేరుతో నకిలీ సరుకును మార్కెట్‌లో దింపితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించిన్రు.



ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్--2006 ప్రకారం ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినయ్. సెప్టెంబర్ 10న గెజిట్ నోటిఫికేషన్ నెం.807 జారీ చేసిన ప్రభుత్వం.. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న కృత్రిమ పనీర్‌పై కఠిన నిఘా పెట్టనుంది.

# డ్రాలో లక్కీ.. వెరిఫికేషన్‌లో షాకీ

- ఇందిరమ్మ ఇల్లు వచ్చింది.. కానీ 'అడ్రస్' అడ్డం!
- ఫిజికల్ వెరిఫికేషన్ తర్వాతే ఇల్లు పక్కా
- డిపాజిట్ కట్టినోళ్లకు ఇయ్యాల్టి నుంచి రూ10 వేల రిఫండ్
- 20 నియోజకవర్గాల్లో 16 చోట్ల డ్రా కంప్లీట్
- మరో 2--3 రోజుల్లో ఫైనల్ లిస్ట్
- వచ్చే బోనాల నాటికి ఇళ్ల అప్పగింత లక్ష్యం




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లక్కీడ్రాపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డ్రాలో ఇల్లు దక్కినా.. సంబంధిత నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కాదని తేలితే ఆ అలాట్‌మెంట్‌ను రద్దు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చారు. లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తున్నామని.. అక్రమాలకు తావులేకుండా పక్కా వడపోత చేపట్టామని తెలిపారు.

**480 ఇళ్లు.. ప్రతి నియోజకవర్గానికి కేటాయింపు!**

క్యూర్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో లక్కీడ్రా పూర్తవగా.. తుది జాబితా రెండు, మూడు రోజుల్లో సిద్ధం కానుంది. ప్రతి నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున నిర్మాణాలు చేపట్టి.. వచ్చే ఏడాది బోనాల నాటికి గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేస్తున్నారు.

**డ్రాలో నో ఛాన్స్.. డబ్బులు మాత్రం రిటర్న్!**

లాటరీలో ఇల్లు రాని వారికి బిగ్ రిలీఫ్. దరఖాస్తు సమయంలో కట్టిన రూ.10 వేల డిపాజిట్‌ను ఇయ్యాల 11 నుంచి బ్యాంకు ఖాతాల్లోకి తిరిగి జమ చేయనున్నారు. తొలి విడతలో అనర్హులుగా తేలిన సుమారు 40 వేల మందికి ఈ మొత్తం తిరిగి అందనుంది.



**59 వేల గుడిసెలపై సర్కార్ ఫోకస్!**

రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన సుమారు 59 వేల గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మొత్తం 8 లక్షల ఇళ్ల నిర్మాణానికి సర్కార్‌పై సుమారు రూ.40 వేల కోట్ల భారం పడనుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే బిల్లులు, మౌలిక వసతుల కోసం కూడా రూ.600 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు..




ఢిల్లీలో గ్లోబల్ లీడర్ల ములాఖత్.. ఇండియన్ హాస్పిటాలిటీతో దిల్ ఖుష్!

# తామర గుర్తు.. బ్రిక్స్‌కు భారత్ విందు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు ఢిల్లీ ముస్తాబైంది భాయ్.. 18వ బ్రిక్స్ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తుండగా.. సదస్సు లోగోలో తామరపువ్వు, నమస్కారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినయ్. తామరలోని 10 రేకులు 10 సభ్య దేశాలకు ప్రతీకగా.. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటేలా వివిధ రంగుల్లో డిజైన్ చేసిన్రు. మధ్యలోని నమస్కారం మన దేశ సంప్రదాయం, ఆతిథ్యం, దోస్తీకి సింబల్‌గా నిలిచింది.**

**లీడర్లకు దేశీ దావత్.. ప్లేట్‌లో ఇండియా!**

బ్రిక్స్ నేతలకు భారతీయ రుచులు చూపించేందుకు ఢిల్లీలోని స్టార్ హోటళ్లు స్పెషల్ మెనూలు రెడీ చేసినయ్. తాజ్ మహల్‌లో కాశ్మీరీ వాల్‌నట్స్, భకర్‌వాడి, మినీ కచోరీ, మురుక్కు లాంటి దేశీ ఐటమ్స్ దావత్‌కు సిద్ధం. లీలా ప్యాలెస్‌లో తామర ఆకారపు మిఠాయి, మిల్లెట్ కుకీలు, గ్రానోలా బార్లు స్పెషల్ అట్రాక్షన్. లలిత్‌లో సంప్రదాయ వంటకాలకు మోడ్రన్ టచ్ ఇవ్వనున్నారు.

**మంత్రులు, సీఎంలకు ఒకటే బస్సు.. ట్రాఫిక్‌కు ఫుల్ బ్రేక్!**

సమ్మిట్ వేదిక భారత్ మండపానికి కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు ఒకే బస్సులో వెళ్లనున్నట్లు సమాచారం. ముందుగా పార్లమెంట్ వద్ద చేరి.. అక్కడి నుంచి కలిసి బయలుదేరనున్నారు. వీవీఐపీ మూమెంట్‌తో జనాలకు ట్రాఫిక్ తిప్పలు రాకుండా.. ఢిల్లీ రోడ్లపై రద్దీ కంట్రోల్ చేయడమే దీని మక్సద్.

**భారత్‌కు నాలుగోసారి అధ్యక్ష బాధ్యతలు**

2012, 2016, 2021 తర్వాత భారత్ బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి. రేపు, ఎల్లుండి 12, 13 తేదీల్లో భారత్ మండపంలో జరిగే సదస్సుపై ప్రపంచం మొత్తం ఫోకస్ పెట్టింది.

# ఇంట్లోకి ఎంట్రీ.. గోల్డ్‌తో ఎగ్జిట్!

## అంబర్‌పేట్‌లో ముగ్గురు అరెస్ట్.. సొత్తు మొత్తం రికవరీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11:**



హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఇంటి దొంగతనం కేసును పోలీసులు ఛేదించిన్రు భాయ్.. బాపునగర్ కాకతీయ లేన్‌లోని హనుమాన్ దేవాలయం సమీపంలోని ఇంట్లో ఈనెల 9న నగదు, బంగారం కొట్టేసిన ముగ్గురిని ఇయ్యాల శుక్రవారం శ్రీ రమణ థియేటర్ దగ్గర అదుపులోకి తీసుకున్నరు. అరెస్టయినోళ్లలో గుంటూరు శ్రావణి అలియాస్ కర్రె శ్రావణి(23), గండమల్ల మనోహర్ అలియాస్ చింటూ(22), సాజెదా బేగం (22) ఉన్నరు. టెక్నికల్ ఎవిడెన్స్, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్, పక్కా ఇన్ఫర్మేషన్‌తో క్రైమ్ టీమ్ ట్రేస్ చేసింది. వీరి వద్ద నుంచి 15 గ్రాముల బంగారు చైన్, 2.370 గ్రాముల ఉంగరం, సుమారు 2 గ్రాముల కమ్మలు, రూ.20 వేల క్యాష్ స్వాధీనం చేసుకున్నరు. ఇంకా ఏమైనా కేసుల్లో హ్యాండ్ ఉందా అనే కోణంలో దర్యాప్తు జోరుగా జరుపుతన్నమని ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్ తెలిపిండు.

## లిథియం నుంచి ఈ-వేస్ట్ దాకా ఫుల్ ఫోకస్.. రూ36 వేల కోట్లతో మిషన్ షురూ: కిషన్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11**



: మొబైల్ నుంచి స్పేస్ టెక్నాలజీ దాకా.. మన లైఫ్‌లో కీలక ఖనిజాల పాత్ర మామూలుది కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేసిన్రు. క్రిటికల్ మినరల్స్ లేకపోతే మోడ్రన్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ కష్టమేనని చెప్పిన్రు. విదేశాలపై ఆధారపడకుండా భారత్‌ను ఆత్మనిర్భర్‌గా మార్చేందుకు రూ36 వేల కోట్లతో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ స్టార్ట్ చేసినట్లు తెలిపిండు.అర్బన్ మైనింగ్ ద్వారా దేశ అవసరాల్లో 25--30 శాతం కీలక ఖనిజాలను సమకూర్చుకునే ఛాన్స్ ఉందన్నారు. 58 రీసైక్లింగ్ కంపెనీలతో స్పెషల్ ప్రోగ్రామ్‌లు నడుస్తున్నాయని చెప్పారు. ఒడిశా నుంచి కేరళ వరకు క్రిటికల్ మినరల్ కారిడార్, నాలుగు ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.దేశీయ లిథియం నిల్వలు పరిమితంగా ఉండటంతో విదేశాల్లో వనరుల కోసం భారత్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోందన్నారు.



2వ

అసెంబ్లీలో 'దుశ్శాసన పర్వం'.. ఢిల్లీలో కంప్లైంట్!



2వ

అసెంబ్లీలో 'దుశ్శాసన పర్వం'.. ఢిల్లీలో కంప్లైంట్!



## భూములకు కాపలా..

### కబ్జాలకు దారేనా: కేటీఆర్ ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు విమర్శలు చేసిన్రు. వీరప్పన్ అటవీ శాఖ మంత్రయితే ఎట్లుంటదో.. భూ దందాలు చేసే రేవంత్ సీఎం కావడం అట్లుందని తీవ్ర వ్యాఖ్యలు చేసిన్రు. తెలంగాణ భవన్‌లో 22ఏ భూ బాధితులతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. రేవంత్ సర్కార్ తెచ్చే ప్రతి స్కీం వెనుక స్కాం ఉందని కేటీఆర్ ఆరోపించిన్రు. హిల్ట్ పాలసీ, మూసీ రివర్‌ఫ్రంట్, ఫ్యూచర్ సిటీ పేర్లతో వేల ఎకరాలపై కన్నేశారని విమర్శించిన్రు. ఫార్మాసిటీని రద్దు చేసి భూదందాలకు తెరలేపారని ఆరోపించారు.ఫాక్స్‌కాన్ వచ్చిన కొంగరకలాన్ భూముల్లో రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి ప్లాన్ చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

ధరణి హయాంలో భూమి మార్పులకు కఠిన రూల్స్ ఉండేవని.. ఇప్పుడు భూభారతితో గోల్‌మాల్ జరుగుతోందని విమర్శించారు. భూములను కాపాడాల్సిన వారే కబ్జాదారులుగా మారారని మండిపడ్డ కేటీఆర్.. దేశ చరిత్రలోనే కనీవినీ ఎరుగని భూదోపిడీ జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారాలతో రేవంత్ రెడ్డి త్వరలో రాజీనామా చేయాల్సి వస్తుందని జోస్యం చెప్పారు. మరో రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన్రు.

## సురేఖకు ఇంఛార్జి ఫోన్.. 'యాక్టివ్' అవ్వండి మేడమ్!



**కాంగ్రెస్‌లో హాట్ టాపిక్.. రేపటి అసెంబ్లీకి వస్తారా? రారా? ఫుల్ సస్పెన్స్!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**

తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి పొలిటికల్ హీట్ పెరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, మాజీ మంత్రి కొండా సురేఖకు ఫోన్ చేసి తాజా పరిణామాలపై ఆరా తీసినట్లు సమాచారం. పార్టీలోని అంతర్గత విభేదాలు, వ్యక్తిగత అంశాలను పక్కనపెట్టి కాంగ్రెస్ కార్యక్రమాల్లో మళ్లీ యాక్టివ్‌గా ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా.. కొండా సురేఖ సభకు గైర్హాజరు కావడం కాంగ్రెస్‌లో చర్చకు దారితీసింది. ఈ టైమ్‌లో ఇంఛార్జి నేరుగా ఫోన్ చేయడం పొలిటికల్‌గా ప్రాధాన్యం సంతరించుకుంది.అధిష్టానం నుంచి సూచనలు రావడంతో రేపటి నుంచి సురేఖ అసెంబ్లీకి హాజరవుతారా అన్నదానిపై కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కాగా ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సిఫార్సుతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదం మేరకు సురేఖను రాష్ట్ర మంత్రివర్గం నుంచి తొలగించిన విషయం తెలిసిందే.

# పండుగే గానీ.. పంగా వద్దు !

## రౌడీషీటర్లకు సీఐ కిరణ్ కుమార్ స్ట్రాంగ్ వార్నింగ్..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 11:** వినాయక చవితి సందర్భంగా అంబర్‌పేట్ పోలీసులు రౌడీషీటర్లకు గట్టిగానే వార్నింగ్ ఇచ్చిన్రు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ పిలిపించిన సీఐ టి.కిరణ్ కుమార్ పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడొద్దని క్లియర్‌గా చెప్పిన్రు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించిన్రు. ఎక్కడైనా గొడవలు, అల్లర్లు, శాంతిభద్రతలకు భంగం కలిగించే పనులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించిండు. పండుగను సంతోషంగా జరుపుకోవాలి కానీ.. గడ్ బడ్ చేస్తే పోలీస్ యాక్షన్ తప్పదని స్పష్టం చేసిన్రు. దీంతో రౌడీషీటర్లకు పోలీసుల వార్నింగ్ ఫుల్ క్లారిటీ ఇచ్చినట్టయింది.



# మార్కెట్‌కు మళ్లీ ఝట్కా..చివర్లో కొంచెం కవర్!

## సెన్సెక్స్ 121 పాయింట్లు డౌన్.. నిఫ్టీ 80 పాయింట్లు నష్టం



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**

దేశీ స్టాక్ మార్కెట్ శుక్రవారం కాస్త డల్ అయింది. ఉదయం భారీ నష్టాల్లో జారిన మార్కెట్.. లాస్ట్‌లో ఐటీ, ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్ల కొనుగోళ్లతో కొంచెం కవర్ అయింది. అయినా ఇంటర్నేషనల్ మార్కెట్ల నెగెటివ్ ఎఫెక్ట్ తప్పలేదు. సెన్సెక్స్ 120.83 పాయింట్లు నష్టపోయి 74,781.76 దగ్గర క్లోజ్ కాగా.. నిఫ్టీ 79.70 పాయింట్లు తగ్గి 23,398.10 వద్ద ఆగింది. హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో దూసుకెళ్లాయి. మెటల్, రియల్టీ షేర్లలో అమ్మకాల జోరు కనిపించింది. క్రూడ్ ఆయిల్ రేట్ల పెరుగుదల, విదేశీ ఇన్వెస్టర్ల విత్‌డ్రాయల్స్, జియోపాలిటికల్ టెన్షన్స్‌తో మార్కెట్‌లో ఇంకా ఊగిసలాట ఉండొచ్చని నిపుణులు అంటున్నారు.





# అసెంబ్లీలో 'దుశ్శాసన పర్వం'.. ఢిల్లీలో కంప్లైంట్!

## మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దౌర్జన్యం: సబితా ఇంద్రారెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11**

: తెలంగాణలో నాలుగు రోజులుగా జరిగిన రచ్చను దేశం మొత్తం చూస్తోందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఢిల్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలతో కలిసి జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌ను కలిసి అసెంబ్లీ ఘటనలను వివరించారు. అసెంబ్లీకి వెళ్లకుండా తమను పోలీసులు అడ్డుకున్నారని, నల్ల టీషర్టులపై ఉన్న అక్షరాలే కారణమని చెప్పారన్నారు. దాదాపు 500 మంది పోలీసులు 40 మంది ప్రజాప్రతినిధులను అడ్డుకున్నారని ఆరోపించారు. లి"మగ పోలీసులు వచ్చి మహిళా ఎమ్మెల్యేలను మ్యాన్‌హ్యాండ్లింగ్ చేశారు.. చీర, జుట్టు లాగారు.. కొందరిని కింద పడేసి తొక్కారు. ద్రౌపది ఘటనను తలపించారు"లి అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీ ప్రాంగణంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని, ఇదంతా కుట్రపూరితమేనని ఆరోపించారు.



# బొల్లారం ఆయుధాల రచ్చకు చెక్.. దొంగలు దొరికిన్రు!

### రెక్కీ చేసి స్కెచ్.. 31న ఆయుధాల చోరీ..నలుగురు అరెస్ట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**

బొల్లారం మద్రాస్ రెజిమెంట్‌లో జరిగిన ఆయుధాల చోరీ కేసును పోలీసులు ఛేదించారు. డీజీపీ సీవీ ఆనంద్ వివరాల ప్రకారం.. ఆగస్టు 31న బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో చోరీ జరిగింది. ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేసి.. చోరీకి గురైన ఆయుధాలు, మ్యాగజైన్లు, బుల్లెట్లు, బైనాక్యులర్ స్వాధీనం చేసుకున్నారు. బెల్ ఆఫ్ ఆర్మ్స్, అమ్యునిషన్ సెక్షన్ ఇన్‌చార్జ్‌ల సహకారంతోనే దొంగతనం జరిగినట్లు దర్యాప్తులో తేలింది. 28, 29 తేదీల్లో రెక్కీ చేసిన హవాల్దార్ మల్లేశ్ అలియాస్ రాజు.. సీసీ కెమెరాలు లేని ప్రాంతాలను గుర్తించాడు. 30న కార్గిల్ గేట్ నుంచి లోపలికి వెళ్లి పరిస్థితిని గమనించి.. 31న పక్కా స్కెచ్‌తో ఆయుధాలు ఎత్తుకెళ్లాడు. టెక్నికల్ ఆధారాలతో పోలీసుల విచారణకు భయపడి చివరకు భార్య ముందు నిజం ఒప్పుకున్నాడు.

# బీసీల లెక్క తేల్చండి.. న్యాయం చేయండి!



తెలంగాణ కుల సర్వే దేశానికే రోల్ మోడల్: పొన్నం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11**

: తెలంగాణ చేపట్టిన ఇంటింటి కుల సర్వే దేశానికే రోల్ మోడల్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాబోయే 2027 జనగణనలో బీసీ, ఓబీసీ కులగణనను తప్పనిసరిగా చేర్చాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీల జనాభాపై తమ సర్కార్ వద్ద పక్కా సైంటిఫిక్ డేటా ఉందన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. సుప్రీంకోర్టు 50 శాతం రిజర్వేషన్ పరిమితిని దాటాలంటే కచ్చితమైన కుల గణాంకాలు అవసరమని తెలిపారు. తెలంగాణ సర్వే అందుకు బలమైన ఆధారమన్నారు. దేశవ్యాప్త జనగణనలో బీసీ, ఓబీసీల లెక్క పక్కాగా నమోదు చేసి.. జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని కేంద్రాన్ని కోరారు. "లెక్క సరిగ్గా తీయండి.. హక్కు మేరకు న్యాయం చేయండి" అని పొన్నం స్పష్టం చేశారు.



# వేడి నీళ్ల బకెట్.. చిన్నారి బతుకు బుగ్గిపాలు!

### నాలుగేళ్ల మానస మృతి.. మైలార్‌దేవ్‌పల్లిలో విషాదం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 11:**

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. ప్రగతినగర్‌లో నాలుగేళ్ల చిన్నారి మానస ప్రమాదవశాత్తు వేడి నీళ్ల బకెట్‌లో పడి మృతిచెందింది. మహబూబ్‌నగర్‌కు చెందిన కుటుంబం ఉపాధి కోసం ఇక్కడ నివాసముంటోంది. చిన్నారి తల్లి కంపెనీలో పని ముగించుకుని ఇంటికి వచ్చి స్నానం కోసం బకెట్‌లో వాటర్ హీటర్ పెట్టి నీళ్లు వేడి చేస్తోంది. ఇంతలో ఫోన్ రావడంతో కాసేపు బయటకు వెళ్లింది. అదే టైమ్‌లో ఆడుకుంటున్న మానస ప్రమాదవశాత్తు బకెట్‌లో పడిపోయింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని వెంటనే ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కన్నుమూసింది. ఘటనపై మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రిక్స్‌కు భారత్ ఆతిథ్యం.. చైనా 'సపోర్ట్' మంత్రం!

### మోదీ--జిన్‌పింగ్ ములాఖత్‌పై ఫుల్ ఫోకస్..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11**

: దేశ రాజధాని ఢిల్లీలో 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు రంగం సిద్ధమైంది. రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ భారత్‌కు చేరుకోగా.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కూడా రానున్నారు. భారత్ నిర్వహిస్తున్న బ్రిక్స్ సదస్సు సక్సెస్ కావాలని చైనా రాయబారి షూ ఫెహాంగ్ ఆకాంక్షించారు. బ్రిక్స్ దేశాలతో సహకారం, సమన్వయానికి బీజింగ్ పెద్ద పీట వేస్తోందన్నారు. సెప్టెంబర్ 12న ప్రధాని మోదీ--జిన్‌పింగ్ భేటీపై అందరి చూపు పడింది. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, సహకారం, పెరుగుతున్న జియోపాలిటికల్ టెన్షన్స్‌పై ఇరువురు నేతలు చర్చించే ఛాన్స్ ఉంది. మరోవైపు భారత్ మండపంలో రేపు 12, ఎల్లుండి 13న జరిగే సదస్సుకు భారీ ఏర్పాట్లు చేశారు




# 9/11కి ఇరవైఅయిదేండ్లు.. ఉగ్రవాదానికి 'నో ఛాన్స్'

## మృతులకు మోదీ నివాళి.. టెర్రరిజంపై భారత్ ఫైట్ కంటిన్యూ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**

అమెరికాలో 2001 సెప్టెంబర్ 11న జరిగిన భయానక 9/11 ఉగ్రదాడులకు 25 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మృతులకు నివాళు లర్పిస్తూ.. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా టెర్రరిజం లెక్కలేనన్ని ప్రాణాలు బలిగొందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భారత్.. ఉగ్రవాదంపై పోరులో ఏమాత్రం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. అన్ని రకాల టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశం సంకల్పం చెక్కుచెదరలేదన్నారు. 2001లో అల్‌ఖైదాకు చెందిన 19 మంది ఉగ్రవాదులు నాలుగు విమానాలను హైజాక్ చేసి అమెరికాపై దాడి చేశారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్ ట్విన్ టవర్స్, పెంటగాన్ లక్ష్యంగా జరిగిన ఈ దాడుల్లో దాదాపు 3 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్‌ను 2011లో పాకిస్థాన్‌లో అమెరికా ఆపరేషన్‌లో హతమార్చింది.

# మోదీ--పుతిన్ ములాఖత్.. బిజినెస్‌కు బిగ్ బూస్ట్!



### ఢిల్లీలో ఇద్దరు అగ్రనేతల భేటీ.. రూ100 బిలియన్ ట్రేడ్‌పై ఫోకస్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం భేటీ అయ్యారు. రెండు నెలల్లోనే ఇద్దరు నేతలు రెండుసార్లు ములాఖత్ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్ ఆతిథ్యమిస్తున్న 18వ బ్రిక్స్ సదస్సుకు ముందు జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం సుమారు 60 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు పెంచడంపై ప్రధానంగా ఫోకస్ ఉండనుంది. ఇంధన సరఫరా, పౌర అణు సహకారం, వ్యూహాత్మక ఖనిజాలు, ఎరువుల సరఫరా, మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత బలపర్చడంపైనా చర్చించనున్నట్లు సమాచారం. రష్యాకు భారత నైపుణ్య కార్మికుల వలసలను పెంచడం, జాయింట్ వెంచర్లకు ఊతమివ్వడంపైనా ఇద్దరు నేతలు దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీకి కట్టుదిట్టమైన కవాత్.. హోటళ్లకు హైసెక్యూరిటీ!

### బ్రిక్స్ కోసం 3 వేలకుపైగా రూమ్స్ బుక్.. వీవీఐపీలతో ఫుల్ రచ్చ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**




బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో ఢిల్లీ మొత్తం కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లిపోయింది. రేపు, ఎల్లుండి 12, 13న జరిగే సమావేశాలకు దేశాధినేతలు, దౌత్యవేత్తలు, వీవీఐపీలు వస్తుండటంతో స్టార్ హోటళ్లను హైసెక్యూరిటీ జోన్లుగా మార్చారు. 3 వేలకుపైగా గదులు బుక్ కాగా.. కొన్ని హోటళ్లలో ఒక్క రాత్రి అద్దె రూ.2 లక్షలు దాటినట్లు సమాచారం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఐటీసీ మౌర్యలో, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తాజ్ ప్యాలెస్‌లో బస చేయనున్నట్లు తెలుస్తోంది. ది ఓబెరాయ్‌లో ఇరాన్ సహా పలు దేశాల ప్రతినిధులు, తాజ్ మహల్ హోటల్‌లో ఉరుగ్వే, ఫిలిప్పీన్స్ తదితర దేశాల బృందాలు బస చేస్తున్నాయి. లె మెరిడియన్‌లో ఐరాస చీఫ్ గుటెరస్, ది లలిత్‌లో ఆఫ్రికా దేశాల ప్రతినిధులు ఉన్నారు. హోటళ్ల వద్ద మల్టీ లెవల్ చెకింగ్స్‌తో సెక్యూరిటీ టైట్ చేశారు.

# పుతిన్ కారు ఢిల్లీలో దూసుకొచ్చింది.. బుల్లెట్లకు, బాంబులకు బెదరదు..

### 598 HPతో దుమ్మురేపే 'ఆరస్ సెనాట్'

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**




బ్రిక్స్ సదస్సు కోసం ఢిల్లీకి వచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్ కారు ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఆయన ప్రయాణించే 'ఆరస్ సెనాట్ లిమోసిన్' ను రష్యా నుంచి ప్రత్యేక విమానంలో ముందే తీసుకొచ్చారు. బుల్లెట్లు, పేలుళ్లను తట్టుకునేలా తయారైన ఈ కారు అచ్చం నడిచే రక్షణ కోటలెక్క.. 4.4 లీటర్ ట్విన్ టర్బో ఎ8 హైబ్రిడ్ ఇంజిన్‌తో 598 హార్స్‌పవర్, 880 ఎన్ఎం టార్క్ ఇస్తుంది. 9-స్పీడ్ ఆటో గేర్‌బాక్స్‌తో 160 కి.మీ వేగం అందుకుంటుంది. బయట ఫుల్ సెక్యూరిటీ.. లోపల మాత్రం ఫైవ్‌స్టార్ లగ్జరీ ఫీల్. లెదర్, వుడ్ ట్రిమ్, అధునాతన ఇన్ఫోటైన్‌మెంట్‌తో అదిరిపోయే సౌకర్యాలున్నాయి. సాధారణ వెర్షన్ ధర సుమారు రూ.2.5 కోట్లు కాగా.. ఉత్పత్తి కూడా పరిమితమే.

# సౌదీకి పాక్ హ్యాండిచ్చింది.. ట్రంప్ కూడా 'నో' చెప్పిండు!

### హౌతీలపై దాడికి రియాద్ రిక్వెస్ట్.. ఇరాన్‌పైనే అమెరికా ఫోకస్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**



హౌతీల దాడులతో సౌదీ అరేబియాకు గుబులు మొదలైంది. ఇటీవల పాకిస్థాన్, టర్కీతో చేసుకున్న మక్కా ఒప్పందం ప్రకారం ఒక దేశంపై దాడి జరిగితే మిగతా దేశాలు అండగా నిలవాలి. కానీ హౌతీల దాడుల వేళ పాకిస్థాన్ సైలెంట్ అయిపోయినట్లు సమాచారం. దీంతో సౌదీ క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ అమెరికా వైపు చూశారు. హౌతీ స్థావరాలపై ఎయిర్‌స్ట్రైక్స్ చేయాలని ట్రంప్‌ను రెండుసార్లు కోరినప్పటికీ.. ఆయన నో చెప్పినట్లు ఆక్సియోస్ వెల్లడించింది. ఇరాన్, హార్ముజ్ జలసంధిపైనే అమెరికా మిలటరీ ఫోకస్ ఉందని సమాచారం. అయితే సౌదీకి ఇంటెలిజెన్స్, టార్గెటింగ్ సమాచారం అందించేందుకు అమెరికా సిద్ధంగా ఉందట. ఎర్ర సముద్రంలో నౌకాయాన భద్రతే ప్రస్తుతం వాషింగ్టన్‌కు టాప్ ప్రియారిటీగా తెలుస్తోంది.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాలి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ ● చూసి మురవాలే శుక్రవారం 11 సెప్టెంబర్ 2026


# బిగ్ బాస్‌లో ఎలిమినేషన్ హీట్..

## చైత్రనా..కృష్ణుడా.. ఎవరి దుకాణం బంద్?



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11:**

బిగ్ బాస్-10లో గేమ్ మస్త్ రసవత్తరంగా సాగుతోంది. కొత్త టాస్కులు, రూల్స్‌తో కంటెస్టెంట్లకు టెన్షన్ పెరిగిపోతోంది. అగ్నిపరీక్ష టీమ్ వర్సెస్ సెలబ్రిటీల ఫైట్‌లో నాలుగో రోజే చరణ్ ఎలిమినేట్ కావడం షాక్ ఇచ్చింది. ఇక ఈ వీకెండ్ మరో ఎలిమినేషన్ ఉంటుందన్న టాక్ నడుస్తోంది. ఓటింగ్‌లో చైత్ర, సృష్టి, వర్షిణి, సుధీర్, కృష్ణుడు వెనుకబడినట్టు సమాచారం. హైరిస్క్‌లో ఉన్న చైత్రకు హెల్త్ ఇష్యూ కూడా ఉండటంతో ఎలిమినేషన్ గండం పొంచి ఉందంటున్నారు. టాస్కుల్లో పెద్దగా యాక్టివ్‌గా లేని కృష్ణుడికీ ఓట్లు తక్కువే. మరి ఈ వారం ఎవరి "గేమ్ ఓవర్.. గేటు బంద్" అవుతుందో చూడాలె!



# నీలి డ్రెస్సు.. నజాకత్ అదిరిపోయె!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11:**


నీలిరంగు కార్సెట్, స్కర్ట్‌లో ప్రజ్ఞా నాగ్రా జల్వా చూపించింది. స్టూడియో పోర్ట్రెట్‌లో ఫుల్ కాన్ఫిడెన్స్‌తో పాటు హుందాతనం ఉట్టిపడింది. నీలి అందానికి ఆమె నజాకత్ తోడవ్వడంతో లుక్ మరింత కిర్రాక్‌గా మారింది. సింపుల్ పోజ్ అయినా.. స్టైల్ మాత్రం మస్త్‌గా ఉందంటూ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఓవరాల్‌గా ప్రజ్ఞా లుక్ చూస్తే.. "నీలి జల్వా.. చూపులకు హల్వా!" అన్నట్టుంది.



# సహజ అందం..ఐషా లుక్కు చూస్తే.. హార్ట్ ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11:**

సింపుల్ డ్రెస్‌లో ఐషా శర్మ లుక్ ఫుల్‌గా అట్రాక్ట్ చేస్తోంది. ఉంగరాల జుట్టు విరబోసుకుని, సున్నితమైన చిరునవ్వుతో అదరగొట్టింది. తెల్లటి కామిసోల్, లేత ఊదా ప్యాంట్‌తో సాదాసీదా స్టైల్లోనూ గ్లామర్ టచ్ ఇచ్చింది. మెడలో చిన్న గోల్డ్ నెక్లెస్, సాఫ్ట్ సూరజ్ కాంతిలో మెరిసిన ఛాయ ఆమె లుక్కుకు మరింత నజాకత్ తెచ్చింది. ఓవరాల్‌గా ఐషా శర్మ లుక్ అంటే.. సింపుల్‌గా, సొగసుగా, కిర్రాక్‌గా ఉందంటున్నారు ఫ్యాన్స్.



# ఫౌజీకి డౌటే.. డిసెంబర్‌లో డేంజరే!

## ప్రభాస్ తప్పుకుంటే.. రేసులోకి ముగ్గురు బాస్‌లు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11:**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్--హను రాఘవపూడి కాంబోలో వస్తున్న 'ఫౌజీ'పై భారీ అంచనాలున్నాయి. డిసెంబర్ 3న రిలీజ్ అని మేకర్స్ చెప్పినా.. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఇంకా పెండింగ్‌లో ఉండటంతో డేట్‌పై ఇండస్ట్రీలో డౌట్స్ మొదలయ్యాయి. ప్రభాస్ భారీ కాల్షీట్లు ఇచ్చి, రెండు మూడు టీమ్స్‌తో షూటింగ్ జోరుగా సాగిస్తున్నారట. ఒకవేళ ఫౌజీ డిసెంబర్ నుంచి తప్పుకుంటే.. విశ్వక్ సేన్ 'లెగసీ', దుల్కర్ సల్మాన్ 'శ్రీ శ్రీ' నాగచైతన్య 'వృషకర్మ' సినిమాలకు ఫస్ట్ వీక్‌లో దారి క్లియర్ కానుంది. మరి ప్రభాస్ డిసెంబర్‌కే దూసుకొస్తాడా.. లేక సమ్మర్‌కు షిఫ్ట్ అవుతాడా? అనేదే ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్..

# వారాహి శాపం.. మిస్టరీ మస్త్!

## సుమంత్--సిద్ధూ మ్యాజిక్.. సినిమా ఎంతవరకు కిర్రాక్?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11:**



సుమంత్, సిద్ధూ జొన్నలగడ్డ కాంబోలో వచ్చిన 'మహేంద్రగిరి వారాహి' మిస్టిక్ థ్రిల్లర్‌గా ఓకే అనిపించింది. 33 ఏళ్లకే మహేంద్రగిరి వంశం మగాళ్లు చచ్చిపోవడం.. దాని వెనుక వారాహి అమ్మవారి శాపం ఏందన్నదే మెయిన్ పాయింట్. ఫస్ట్ హాఫ్ ప్రామిసింగ్‌గా ఉండగా, ఇంటర్వెల్ ట్విస్ట్ సెకండాఫ్‌పై క్యూరియాసిటీ పెంచుతుంది. క్లైమాక్స్ వరకు సస్పెన్స్‌ను లాగడంలో దర్శకుడు సంతోష్ జాగర్లపూడి సక్సెస్ అయ్యాడు. సుమంత్ సహజ నటన, సిద్ధూ స్క్రీన్ ప్రెజెన్స్ ప్లస్. అయితే మధ్యలో ల్యాగ్, గ్రాఫిక్స్, కొన్ని లాజిక్ మిస్సింగులు మైనస్. ఓవరాల్‌గా "మిస్టరీకి నజాకత్.. ట్విస్టులకు కాస్త కొరత..

# తమన్నా జల్వా.. చూపులకు హల్వా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 11:**

బ్లాక్ కలర్ ఎలిగెంట్ డ్రెస్‌లో తమన్నా భాటియా స్టన్నింగ్ లుక్‌తో అదరగొట్టింది. సింపుల్‌గా కనిపిస్తూనే తన స్టైల్, హుందాతనంతో అందరి దృష్టినీ తనవైపు తిప్పుకుంది. బ్లాక్ డ్రెస్‌లో తమన్నా లుక్‌కు గ్లామర్ టచ్ తోడవ్వడంతో ఫోటో ఫుల్‌గా కిర్రాక్‌గా మారింది. ఈ బ్యూటీ లుక్ చూసిన నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు.



# కేటీఆర్ కాల్...ప్రభాస్ షాక్!

## ఫోన్ దొరికిందంటూ పిల్లల ప్రాంక్.. డార్లింగ్ ఫట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**

కేటీఆర్ ఫోన్ నుంచి ప్రభాస్‌కు కాల్.. అవతల నుంచి "గుడ్ ఈవెనింగ్ సార్" అంటూ డార్లింగ్ పలకరింపు.. ఇంతలో పిల్లలు ఫోన్ లాక్కుని.. "రోడ్డుపై ఫోన్ దొరికింది.. ఇందులో మీ నెంబర్ ఉంది.. మీరెవరో చెప్పగలరా అంటూ ప్రాంక్ షురూ చేశారు. విషయం తెలియని ప్రభాస్ ఒక్కసారిగా షాక్ అయి కాల్ కట్ చేసేశాడు. దాంతో పిల్లలు, కేటీఆర్ ఫుల్‌గా నవ్వుకున్నారు. వెంటనే కేటీఆర్ మళ్లీ ఫోన్ చేసి అసలు విషయం చెప్పడంతో ప్రభాస్ కూడా నవ్వుతూ ముచ్చటించాడు. ఈ క్యూట్ ప్రాంక్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కేటీఆర్ కాల్.. పిల్లల మజాక్.. ప్రభాస్ ఫుల్ షాక్



# 48 గంటలు.. క్రేన్లు ఫెయిల్!

## హనుమంతుడి విగ్రహం ఇంచు కదలలే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**

మధ్యప్రదేశ్ ఉజ్జయినిలో 170 ఏళ్ల నాటి హనుమాన్ విగ్రహం ఇప్పుడు నెట్టింట సెన్సేషన్. సింహస్థ కుంభమేళా ఏర్పాట్లలో భాగంగా రోడ్డు విస్తరణ కోసం ఆలయాన్ని షిఫ్ట్ చేయాలనుకున్నారు. గోడలు, పైకప్పు తొలగించి విగ్రహాన్ని తరలించేందుకు 48 గంటలు భారీ హైడ్రాలిక్ క్రేన్లు, పదుల మంది సిబ్బంది ట్రై చేసినా.. ఇంచు కూడా కదల్లేదు. దీంతో అధికారులు పనులు ఆపేశారు. సుమారు 8 అడుగుల విగ్రహం భూమిలో ఎంత లోతుకు పాతుకుందో తెలుసుకునేందుకు ఏఎస్ఐ రేడియో ఫ్రీక్వెన్సీ టెక్నాలజీతో పరిశీలిస్తోంది. అధికారులు సైన్స్‌తో కారణాలు వెతుకుతుంటే.. భక్తులు మాత్రం "ఇదంతా బజరంగ్‌బలి మహిమే!" అంటూ జై హనుమాన్ అంటున్నారు.



# గుడిలో పెళ్లి.. ఊరంతా షాక్!

## ఇద్దరు మహిళల లవ్‌స్టోరీ.. పిల్లల భవిష్యత్తుపై ఫుల్ టెన్షన్!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 11:**

కర్ణాటకలో ఓ వింత ములాఖత్.. ఏకంగా పెళ్లి దాకా వెళ్లింది భాయ్.. 18 ఏళ్ల యువతి, ఇద్దరు పిల్లలున్న వివాహిత మహిళను ప్రేమించి గుడిలో తాళి కట్టించుకున్న ఘటన లోకల్‌గా ఫుల్ చర్చ అవుతోంది. మొదట ఫ్రెండ్‌షిప్‌గా స్టార్ట్ అయిన బంధం.. రానురాను లవ్‌గా మారిందట. కుటుంబాలు ఎంత నచ్చజెప్పినా, బంధువులు ఎంత వార్నింగ్ ఇచ్చినా ఇద్దరూ వినలేదట. పిల్లల భవిష్యత్తు ఆలోచించాలంటూ వివాహితకు, చిన్న వయసులోనే లైఫ్ పాడుచేసుకోవద్దంటూ యువతికి కౌన్సెలింగ్ ఇచ్చినా.. సీక్రెట్‌గా గుడికి వెళ్లి పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు ఇద్దరూ ఒకే ఇంట్లో కలిసి జీవిస్తామని క్లారిటీ ఇచ్చారు. అయితే మొదటి భర్తకు విడాకులు ఇవ్వకుండానే మరో పెళ్లి చేసుకోవడం చట్టబద్ధమేనా? అనే దానిపై పోలీస్, లీగల్ వర్గాల్లో విచారణ సాగుతోంది.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396